తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
ఆదివారం
05 అక్టోబర్ 2025
పేజీలు : 10



## కన్నుల పండుగగా..
# అమ్మవారి నిమజ్జన శోభయాత్ర





**తూప్రాన్ అక్టోబర్ 4 (జనం సాక్షి):**
గత పది రోజులుగా ఈ నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండుగగా నిర్వహించి శనివారం రోజు నిమజ్జన కార్యక్రమం బాగా భజన్తీయులు భక్తిశ్రద్ధలతో డ్యాన్సులతో అమ్మవారిని పెద్ద చెరువు కట్ట వద్ద నిమజ్జనం చేశారు. తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలో మహంకాళి దేవాలయంలో దేవి గార్డెన్లో ప్రతిష్ఠిం చిన దుర్గామాత అమ్మవారి నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మంగళ వాయిద్యాలతో మహిళ మాతల నృత్యాలతో అమ్మవారి నిమజ్జన శోభాయాత్రను శనివారం ఘనంగా నిర్వహించారు. దుర్గాభవాని సేవా సమితి ఆధ్వర్యంలో గత పది రోజులుగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి చివరి రోజు వినాయక సాగరానికి అమ్మవారు సర్వాంగ సుందరంగా పూలదండలతో భారీ అలంకరణతో నిమజ్జనం చేశారు. అమ్మవారి శోభాయాత్రలో తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్, సిఐ రంగాకృష్ణ, ఎస్సై శివానందం పాల్గొన్నారు. అమ్మవారి శోభాయాత్రలో మాజీ మున్సిపల్ చైర్మన్ జ్యోతి కృష్ణ నిర్వాహకులు స్వాములు భారీగా పాల్గొన్నారు. శోభాయాత్రలను తిలకించడానికి వివిధ ప్రాంతాల నుండి ప్రజలు తరలివచ్చి ప్రత్యేక పూజలు చేసి మొక్కుకున్నారు.



## మంత్రి రాజనర్సింహను కలిసిన మార్కెట్ కమిటీ చైర్మన్



**సంగారెడ్డి, అక్టోబర్ 4 (జనం సాక్షి)**
దసరా పండుగను పురస్కరించుకొని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను ఆయన నివాసంలో రాయికోడు మార్కెట్ కమిటీ చైర్మన్ మంతూర్ సుధాకర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్ల సంజీవరెడ్డి ని కలిసి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.

## హరీష్ రావును కలిసిన ఎమ్మెల్యే చింత



**సంగారెడ్డి, అక్టోబర్ 4 (జనం సాక్షి) :** మాజీ మంత్రి హరీష్ రావును సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ శనివారం నాడు మర్యాదపూర్వకంగా కలసి దసరా పండగ శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లోని హరీష్ రావు నివాసం వద్ద నియోజకవర్గ బిఆర్ఎస్ శ్రేణులతో కలసి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ హరీష్ రావును కలిశారు. ఎమ్మెల్యేతో పాటు టీఎన్జీవో రాష్ట్ర మాజీ అధ్యక్షులు రాజేందర్, మాజీ సీడీసీ చైర్మన్ కసాల బుచ్చిరెడ్డి, మాజీ గ్రంధాలయ సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి, మాజీ జడ్పీటీసీ కొండల్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధీర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, చక్రపాణి ,మాజీ ఆత్మకమిటి చైర్మన్ కృష్ణ గౌడ్, శంకర్ గౌడ్, ఇంద్రారెడ్డి, పార్టీ నాయకులు ఉన్నారు.



## ఉత్తమ ఫలితాలపై ప్రత్యేక దృష్టి పెట్టండి : డిఇఓ

**మల్దకల్ అక్టోబర్ 4(జనంసాక్షి)**
మండల కేంద్రంలోనిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారిని విజయలక్ష్మి ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలో అన్ని తరగతి గదులను,సైన్స్ ప్రయోగశాల, కంప్యూటర్ గది వంట గదులను, మధ్యాహ్న భోజనమును పరిశీలి ంచి తనిఖీ చేశారు. శనివారం పాఠ శాలలో ఉపాధ్యాయుల విద్యార్థుల హాజరును పరిశీలించి ఈ విద్య సంవత్సరము పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించడానికి ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టవలసిందిగా సూచించారు. కేజీబివి మల్దకల్ సందర్శించి ఉపాధ్యాయుల హాజరును పరిశీలించారు. స్టోర్ రూమ్‌లోని అన్ని వస్తువుల నాణ్యతను,స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలి ంచడం జరిగింది. వీరి వెంట జిల్లా సెక్టోరల్ అధికారి అంపయ్య,మండల విద్యాధికారి సురేష్ ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు. అనంతరం శ్రీ స్వయంభు లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించి పూజలు చేశారు. ఆలయ మర్యాదలతో ఆమెకు సాదరంగా స్వాగతం పలికి ఆలయ అర్చకులు రమేష్ ఆచార్యులు పూజలు చేయించారు.

# 6న ప్రజావాణి రద్దు



**మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 04 (జనం సాక్షి):** ఈనెల 6న సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం లేదని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుదారులు ఈ విషయం గమనించి సహకరించాలని ఆమె ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

**ప్రజావాణి కార్యక్రమం రద్దు**
**- జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య**

**సంగారెడ్డి, అక్టోబర్ 4(జనం సాక్షి) :** స్థానిక సంస్థల ఎన్నికలు 2025 జడ్పీటీసీ, ఎంపీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ప్రజా వాణి కార్యక్రమం రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. జిల్లాలో జరగ నున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ ,గ్రామ పంచా యతీ ఎన్నికల నేపథ్యంలో ప్రతివారం నిర్వ హించే ప్రజావాణి కార్యక్రమంను, తాత్కాలి కంగా రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి. ప్రా వీణ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక సంస్థల ఎన్ని కల షెడ్యూల్ ప్రకటించడంతో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసీసీ) అమల్లోకి వచ్చినందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయిన అనంతరం యధావిధిగా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలియ జేశారు. ఇట్టి విషయాన్ని ప్రజలు గమనించి నిర్వహించే ప్రజావాణి కార్యక్ర మానికి వచ్చి అసౌకర్యానికి గురికాకూడదని కలెక్టర్ తెలియజేశారు.



## ఎన్నికల నియమావళి అమలు నేపథ్యంతో ప్రజావాణి రద్దు

**వనపర్తి బ్యూరో అక్టోబర్ 4 జనం సాక్షి**
స్థానిక సంస్థల ఎన్నికల నియమావళి అమలు లో ఉన్న నేపథ్యంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి నేడొక తెలిపారు. జడ్పీటీసీ, ఎంపీటీసీ, స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తయి, కోడ్ ముగిసే వరకు ప్రజావాణి కార్యక్రమం ఉండదని స్పష్టం చేశారు.



# పింఛన్ల పెంపు మరిచిన ప్రభుత్వం

- స్థానిక ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి
- బిజెపి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు

**నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 4(జనం సాక్షి) :** ఎన్నికల వేళ ఇచ్చిన పింఛన్ల పెంపు హామీని అధికారం లోకి వచ్చి రెండేళ్లు పూర్తి కావస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం హామీ మరిచిందని బిజెపి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ ఒక ప్రకటనలో విమర్శిం చారు. ఆరు గ్యారెంటీల్లో బాగంగా వృద్ధులు,వితంతు పింఛన్లను 2 వేల నుంచి 4 వేలకు,వికలాంగుల పింఛను 4 వేల నుంచి 6 వేలకు పెంచు తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి వారి ఓట్లు దండుకుని అధికారం లోకి వచ్చి పెంచకుండా మోసం చేసిందనీ అన్నారు. ఇచ్చిన హామీ మేరకు పింఛన్లు వెంటనే పెంచాలని డిమాండ్ చేశారు. వృద్ధులు, వితంతులు, వికలాంగులు మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పి కాంగ్రెస్ పార్టీ నీ ఓడించాలని కోరారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఎం పోటీకి కార్యకర్తలు సిద్ధం కావాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జిఎస్ గోపి పిలుపు



**అమరచింత, అక్టోబర్ 4 (జనం సాక్షి)**
ఎంపీటీసీ, జడ్పీటీసీ,సర్పంచుల ఎన్నికల్లో సీపీఎం కార్యకర్తలు పోటీ చేసేందుకు సిద్ధం కావాలని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న ఎర్ర జెండాకు ప్రజలు మద్దతుగా నిలవాలని, ఆ పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జిఎస్ గోపి పిలుపునిచ్చారు. ప్రశ్నించే ఎర్రజెండా నాయకులను గెలిపించుకుంటే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ప్రజానీకానికి .పిలుపునిస్తూ అమరచింత సిపిఎం మండల కమిటీ సమావేశం కామ్రేడ్ డి నరసింహ అధ్యక్షతన జిఎస్ భవనంలో నిర్వహించగా సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన సిపిఎం వనపర్తి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ జిఎస్ గోపి మాట్లాడుతూ మండలంలోని ఎంపీటీసీలు జడ్పిటిసికి పోటీ చేయనున్నట్లు తెలిపారు. ప్రజలు ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు బి వెంకటేష్ ఆర్ఎన్ రమేష్ ఎస్ అజయ్ టీ రాఘవేంద్ర శ్రీను శంకర్‌లు తదితరులు పాల్గొన్నారు.

# అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

**మక్తల్, అక్టోబర్ 04 (జనంసాక్షి)**
మక్తల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫిజిక్స్‌లో అతిథి అధ్యాపక పోస్టుకు ఈ నెల 8 వరకు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ ఈ నారా యణ గౌడ్ ప్రకటన తెలిపారు. పీజీలో 55% మార్కులతో పాసై ఉండాలని అలాగే నెట్, సెట్, పిహెచ్‌డి ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు.




# రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడికి ఆత్మీయ సన్మానం

**కృష్ణ, అక్టోబర్ 4 (జనం సాక్షి):**
రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా సెప్టెంబర్ 5న పురస్కారం అందుకొని, జాతీయ స్థాయిలో బోధనలో ఆట బోమ్మల వినియోగంపై శిక్షణ కార్యక్రమం ముగించుకొని వచ్చిన కున్సీలో, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యా యులు కె నరసింహకు శనివారం పాఠ శాలలో అభినందించి, శుభాకా ంక్షలు తెలియ జేసి, ఘనంగా సన్మానించి పిఆర్ టియు టిఎస్ కృష్ణ మండల శాఖ బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దండు శేఖర్,గౌరవ అధ్యక్షులు యన్ శివరాజ్,ప్రధాన కార్య దర్శి యం ఆర్ అజయ్,కార్యదర్శి వి




రామకృష్ణ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంతోషి, నరేందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఖాసీం అలీ,జ్యోతి,మండల కార్యవర్గ సభ్యులు అమీర్,అశోక్, అనిత తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ జాగృతి వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షునిగా

# డాక్టర్ వై వెంకట మూర్తి ఎన్నిక పట్ల హర్షం

**అమరచింత అక్టోబర్ 4**



**(జనం సాక్షి)**
తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అధ్యక్షతన జరిగిన తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమా వేశంలో తెలంగాణ జాగృతి రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర అనుబంధ సంఘాల అధ్యక్షులను ప్రకటించడం జరిగింది. ఈ కార్యవర్గంలో మహబూబ్ నగర్ పట్టణానికి చెందిన తెలంగాణ ఉద్యమకారులు సంఘ సేవకులు డాక్టర్ వై వెంకట మూర్తి తెలంగాణ జాగృతి రాష్ట్ర వైద్య విభాగం అధ్యక్షునిగా ఎన్నుకోవడం పట్ల తెలంగాణ ఉద్యమకారులు మహబూబ్ నగర్ జిల్లా వైద్యులు తెలంగాణ రాష్ట్ర డెంటల్ డాక్టర్ అసోసియేషన్‌తోపాటు జిల్లా కవులు కళాకారులు తెలంగాణ జాగృతి కార్యకర్తలు హర్ష వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులు తెలంగాణ జాగృతి నాయకులు సయ్యద్ కలాం పాషా మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో తెలంగాణ రాష్ట్రమే ఏకైక లక్ష్యంగా 2001 నుండి తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొంటూ కవితక్క ఆదేశించిన కార్యక్రమాల్లో పాల్గొంటూ కవితకు అత్యంత సన్నిహితుడిగా పేరు పొందారు 2012 నుండి తెలంగాణ జాగృతి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షు డిగా జాగృతిని బలోపేతం చేస్తూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ముందుకు తీసుకెళ్లారు. జిల్లాలో నిరుద్యోగులకు ఉపాధి కల్పనలో భాగంగా పాలమూరు పట్టణంలో జాగృతి ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ సంస్థలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి చూపించారు. గ్రహణం వల్ల అంగవైకల్యం కలిగిన చిన్నారులకు వెయ్యి మందికి పైగా చిన్నారులకు ఉచిత శాస్త్ర చికిత్స చేయించారు. గ్రామీణ ప్రాంతాలలో దంత సమస్యల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులకు స్కూల్ విద్యార్థులకు ఉచిత వైద్యం శిబిరాలు ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించారు. తెలంగాణ డాక్టర్ అసోసి యేషన్ జాక్ జేఏసీ ఏర్పాటుచేసి వైద్యులను తెలంగాణ ఉద్యమంలో భాగస్వాములు చేశారు. వీరి సేవలను గుర్తించి కవితక్క తెలంగాణ రాష్ట్ర వైద్య విభాగం అధ్యక్షుడిగా నియమించడం పట్ల పాలమూరు మేధావులు పుర ప్రముఖులు కవులు కళాకారులు జాగృతి నాయకులు అభినందనలు తెలియజేశారు.

# జనహృదయనేతకు జననీరాజనం



పుట్టినరోజు వేడుకల్లో ఉప్పొంగిన ప్రజాభిమానం

భారీ కాన్వాయ్‌తో స్వాగతం పలికిన బిఆర్ఎస్ శ్రేణులు

మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలు





**వనపర్తి బ్యూరో అక్టోబర్ 4 జనంసాక్షి**
తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి 67వ దినోత్సవం అత్యంత కోలాహలంగా,నాయకుల,కార్యకర్తల ,అభిమానుల, శ్రేయోభిలాషుల అభినందనలు శుభాకాంక్షలతో నిరంజన్ రెడ్డి స్వగృహం సందడిగా మారింది. తన ఫామ్ హౌస్ నుంచి భారీ కాన్వాయ్ తో ఇంటికి చేరుకున్న నిరంజన్ రెడ్డి ,యువత అధ్యక్షులు సూర్య వంశం. గిరి, చిట్యాల.రాము, సునీల్ వాల్మీకి ఆధ్వర్యములో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం ప్రారంభించి సర్వమత ప్రార్థనల నడుమ వేదపండితుల, మతపెద్దల ఆశీర్వా దం తీసుకున్నారు. అభిమాని మోహన్ ఆపిల్ పండ్లతో ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి శు భాకాంక్షలు అందుకున్నారు. పట్టణ పార్టీ అధ్యక్షులు పలుస.రమేష్ గౌడ్ ఆధ్వర్యములో ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. నాగవరం గ్రామములో నిరంజన్ రెడ్డి రక్తదాన శిబిరం ప్రారంభించారు. అభిమానులు శ్రేయోభిలాషులు నాయ కులు బాణసంచా కాల్చి శాలువాలు, నిలువెత్తు పూలదండలు ఇచ్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

ఈ కార్యక్రమములో జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్, గంధం. పరంజ్యోతి, జోహెబ్ హుస్సేన్ ఘనపూర్ నాయకులు లక్ష్మారెడ్డి, రాళ్ళ. కృష్ణయ్య, వనపర్తి మండల నాయకులు కె.మాణిక్యం,డి, అశోక్ రావు, వెంకట్ రావు, మాధవ్ రెడ్డి,ధర్మా నాయక్, సాయి యాదవ్, పెద్దమందడి నాయకులు రఘుపతి రెడ్డి,వేణు యాదవ్,మోహన్ యాదవ్, సేనాపతి, పెబ్బేరు నాయకులు ఎద్దుల. కరుణశ్రీ, వనం.రాములు, దిలీప్ రెడ్డి,గోపాల్ పేట నాయకుల బాలరాజు, చంద్రశేఖర్, శ్రీని వాస్, కె.భాస్కర్, మతీన్, మాన్య నాయక్ ఎదుల నాయకులు రమేష్, రాజారెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# పోలీసులు పారదర్శకంగా పని చేయాలి

**జిల్లా పోలీస్ కార్యాలయంలోని విభాగాలను పరిశీలించిన ఎస్పీ వినీత్**



**నారాయణపేట జిల్లా బ్యూరో అక్టోబర్ 4(జనం సాక్షి):** పోలీసులు పారదర్శకంగా పని చేసి ప్రజల మన్ననలు పొందాలని జిల్లా ఎస్పి డాక్టర్ జి.వినీత్ అన్నారు. శనివారం ఎస్పీ జిల్లా ఎస్పీ కార్యాలయం లోని వివిధ విభాగా లను ఎస్బి, డిసిఆర్బి, ఐటీ కోర్, ఎంటి, ఆర్ఐ స్టోర్ తదితర ఆఫీస్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రతి విభాగంలో జరుగుతున్న పనితీరును వివరంగా పరిశీలించి, సిబ్బంది పనితీరు, రికార్డుల నిర్వహణ విధి విధానాలను పరిశీలించారు. ప్రతి ఆఫీసులో (5ఎస్) రికార్డుల క్రమ పద్ధతినీ ఇంప్లిమెంటేషన్ చేయాలని అధికారులకు సూచించారు. పోలీసు హెడ్ క్వాటర్స్, కమాండ్ కంట్రోల్ రూమ్‌లోని సీసీ కెమెరాలను పరిశీలించి, సిసి కెమెరాలు నిరంతరం పనిచేసే విధంగా మానిటర్ చేయాలని జిల్లాలోని అన్ని సీసీ కెమెరాలు కమాండ్ కంట్రోల్లో వీక్షించే విధంగా చూడాలని అధికారులకు తెలిపారు. ఎస్పీ సిబ్బందితో మాట్లాడుతూ ప్రజాసేవలో క్రమశిక్షణ, పార దర్శకత సమయపాలనకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పోలీసు వ్యవస్థపై ప్రజలకు విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా ప్రతి అధికారి బాధ్య తతో వ్యవహరించాలన్నారు. అలాగే జిల్లా స్థాయిలో నేరాల నియంత్రణ ప్రజాభద్రత సాంకే తిక పరిజ్ఞానం వినియోగంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. భవిష్యత్తులో జిల్లా పోలీసు వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంటా మని ఎస్పీ తెలిపారు. ఎస్పీ తో పాటు అదనపు ఎస్పి రియాజ్ హూల్ హాక్,ఆర్ ఐ. నరసింహా, ఎస్సై లు నరేష్, సునీత, పురుషోత్తం, సురేష్ తది తరులు పాల్గొన్నారు.

# పునః ప్రారంభం కాని ప్రభుత్వ పాఠశాల ఎలాంటి సమాచారం లేదు

**కాంప్లెక్స్ హెచ్ఎం జీవన్ కుమార్**

**అచ్చంపేట అక్టోబర్ 4 జనం సాక్షి :** మండల పరిధిలోని డొక్కుతాండ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల సెలవులు అనంతరం రాష్ట్రవ్యాప్తంగా శనివారం తిరిగి ప్రారంభం కాగా అచ్చంపేట మండలం డొక్కుతాండ ప్రాథమిక పాఠశాల మధ్యాహ్నం 12 :10 గంటలు దాటినా కూడా పాఠశాల తిరిగి పునః ప్రారంభం కాలేదు. మీడియా ప్రతినిధులు డొక్కుతండ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల వద్దకు వెళ్లి చూడగా పాఠశాల ఆవరణలో మందు బాటిల్, వాటర్ బాటిల్, స్నాక్స్ సంబంధించిన కవర్లను చూసిన ఆశ్చర్యపోయారు. దీనిని బట్టి పాఠశాల గ్రామంలోని కొందరికి మందు బాబులకు అడ్డాగా మారిందనిపిస్తున్నది.

ఈ విషయంపై స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం ఇంచార్జ్ ఎంఈఓ జీవన్ కుమార్‌ను ఫోను ద్వారా వివరణ కోరగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు ప్రకారం ప్రతి పాఠశాల ఈరోజు సమయానికి తిరిగి ప్రారంభం కావాలన్నారు. స్కూల్ హెచ్ఎం భగవాన్ పాఠశాలకు వెళ్ళటం లేదని నాకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదన్నారు. మీడియా ప్రతినిధులు స్కూల్ దగ్గరికి వెళ్లారని విషయం




తెలుసుకున్న పాఠశాల ఉపాధ్యాయుడు మధ్యాహ్నం 12. 50 గంటలకు చేరుకొని తిరిగి మీడియా పైన ఎదురుదాడికి ప్రయత్నం చేశారు. తాను మద్యం సేవించి మీడియా పట్ల దురుదుగా మాట్లాడాడు. తిరిగి మధ్యాహ్నం 1: 15 గంటలకు పాఠశాలకు తాళం వేసుకొని తిరిగి వెళ్ళిపోయాడు. ఉపాధ్యాయుడు పాఠశాలకు తాగి వచ్చిన విషయం మీడియా పోలీసులకు సమాచారం అందించారు. ఆలస్యంగా వచ్చిన ఉపాధ్యాయుడు సాయంత్రం నాలుగు గంటల వరకు విధుల్లో ఉండాల్సి ఉండగా.. మీడియా అక్కడ ఉండగానే పాఠశాలకు తాళం వేసి వెళ్ళిపోయాడు. పై విషయం ఎంింం ఈఓ జీవన్ కుమార్‌కు తెలుపగా వెంటనే సిఆర్పి పట్టేను అక్కడికి పంపిస్తా అని చెప్పారు సిఆర్పియు కూడా నాలుగు గంటల వరకు అక్కడికి రాకపోవడంతో అధికారుల నిర్లక్ష్యమే అందుకు కారణమని చెప్పుకొచ్చారు.

# గ్రూప్-1 విజేత రాణాప్రతాప్, ఎంబిబీఎస్ విద్యార్థినికి సన్మానం



**మల్దకల్ అక్టోబర్ 04 (జనంసాక్షి)** మండల పరిధిలోని కుర్తిరావులచెరువు గ్రామానికి చెందిన సుధాకర్ మీరాకుమారి దంపతుల కుమారుడు రాణా ప్రతాప్ గ్రూప్-1 ఫలితాలలో అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్‌గా ఉద్యోగం సాధించిన,గ్రామానికి చెందిన విద్యార్థి బస్వరాజ్ ఎంబీబీఎస్ సీట్ సాధించడంతో కాంగ్రెస్ నాయకుడు పటేల్ ప్రభాకర్ రెడ్డి,సింగిల్ విండో చైర్మన్ తిమ్మారెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి, వెంకట్ రెడ్డి,గ్రామస్థులు కలిసి శాలువా పూలమాలలతో శనివారం సన్మానించారు. అంబేడ్కర్ జ్ఞాన కేంద్రానికి పటేల్ ప్రభాకర్ రెడ్డి పదివేల రూపాయలను కమిటీ సభ్యులకు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ పటేల్ ప్రభాకర్ రెడ్డి,సింగిల్ విండో చైర్మన్ తిమ్మారెడ్డి మాట్లాడుతూ గ్రామం నుండి రాష్ట్ర స్థాయిలో ఉన్నతమైన గ్రూప్ 1 ఉద్యోగం సాధించిన రాణా ప్రతాప్ విద్యార్థి బస్వరాజ్ ఎంబీబీఎస్ సీట్ సాధించడం మండలానికి ఆదర్శం అని అన్నారు. తమ తల్లిదండ్రుల కష్టాన్ని అర్థం చేసుకొని,సమయాన్ని వృధా చేయకుండా కష్టపడి చదువు కొని ఉన్నతమైన శిఖరాలను అధిరోహించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు దేవన్న,ఉపాధ్యక్షుడు వెంకటన్న,మాజీ గ్రామ అధ్యక్షుడు బొల్లెద్దుల కృష్ణ,మాజీ ఉపాధ్యక్షుడు బుడ్డన్న,కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తోటబాయి తిమ్మారెడ్డి,మాజీ సర్పంచ్ భగవంతు, కోటీశ్వర్ గౌడ్,భాస్కర్ గౌడ్,బుచ్చిరెడ్డి,కిషోర్,దావీదు, అంజనేయులు,సుధాకర్, దేవసహాయం,ఏసేపు గ్రామస్థులు పాల్గొన్నారు.



## శ్రీ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న డిఎస్‌పి

**మల్దకల్ అక్టోబర్ 4 (జనంసాక్షి) :** ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని శనివారం గద్వాల డిఎస్పి మొగులయ్య దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ నిర్వహకులు ఘనంగా స్వాగతం పలికి దేవాలయంలో అర్చనలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి శేష వస్త్రం అందజేశారు. ఎస్సై నందీకర్ ,పట్వారి అరవిందరావు,చంద్రశేఖర రావు తదితరులు పాల్గొన్నారు.

**దేవాలయం దర్శించుకున్న డీఈవో :** శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయాన్ని శనివారం జోగులాంబ గద్వాల జిల్లా విద్యాశాఖ అధికారిగా నియమితులైన విజయలక్ష్మి దేవాలయాన్ని సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమెకు ఆలయ అర్చకులు మధుసూనాచార్యులు స్వాగతం కలిపి దేవాలయంలో అర్చనలు నిర్వహించి స్వామివారి శేష వస్త్రం అందజేశారు.

## మాజీ మంత్రి నిరంజన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు రచయిత మేడికొండ భాష



**మానవపాడు, అక్టోబర్ 4 (జనం సాక్షి)** వనపర్తి జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డికి వారి నివాసంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అలంపూర్ నియోజకవర్గానికి చెందిన రచయిత మేడికొండ భాష.

## చేర్యాల ఇంచార్జి ఎంపీఓగా విజయ్ కుమార్

**చేయాల (జనంసాక్షి) అక్టోబర్ 04 :** చేర్యాల మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న కే. విజయకుమార్‌ను ఎంపీఓగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ హైమావతి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు శనివారం ఎంపీడీవో చిలుముల శ్రీనివాస్ సమక్షంలో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ.. మండల ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సక్రమంగా విధులు నిర్వహిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## భూ వివాదంలో వ్యక్తి రిమాండ్

**ఊర్కొండ అక్టోబరు 04, (జనం సాక్షి)**
భూవివాదంలో వ్యక్తి రిమాండ్ అయినట్లు ఎస్సై కృష్ణ దేవ తెలిపారు. ఎస్సై కృష్ణదేవ తెలిపిన వివరాల ప్రకారం ఊర్కొండ మండల కేంద్రానికి చెందిన కుమ్మరి కృష్ణయ్య, కుమ్మరి బాలస్వామి ఇద్దరు సోదరులు. ఊర్కొండ శివారులోని వ్యవసాయ భూమిలో కుమ్మరి కృష్ణయ్య పంటల రక్షణగా రాతికడీలను ఏర్పాటు చేసుకున్నాడు. దాంతో కుమ్మరి బాలస్వామి రాతికడీలను ధ్వంసం చేశారు. కృష్ణయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు శనివారం కుమ్మరి బాలస్వామి ని కల్వకుర్తి కోర్టులో హాజరుపరచగా జడ్జి14 రోజుల రిమాండ్ విధించినట్లు ఎస్సై పేర్కొన్నారు.

## కృష్ణ బ్రిడ్జి వద్ద శాశ్వత చెక్ పోస్ట్ ఏర్పాటు

- ఎస్పై ఎస్ఎమ్ నవీద్

**కృష్ణ, అక్టోబర్ 4 (జనం సాక్షి):** మండలం పరిధిలోని కర్ణాటక సరిహద్దుల్లోని 167 కృష్ణ బ్రిడ్జ్ వద్ద 24 ఇన్ టు 7 పర్మినెంట్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్ఐ ఎస్ ఎమ్ నవీద్ తెలిపారు. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఉత్తర్వుల మేరకు నారాయణపేట జిల్లాలోకి అనధికార రవాణా, మద్యం, గంజాయి ఇతర చట్ట విరుద్ధంగా జిల్లాలోకి రాకుండా నివారించడానికి, దొంగతనాల నివారణకు చెక్ పోస్ట్ కీలకంగా ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రతిరోజు నిరంతరం వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నామని ఎస్సై తెలిపారు. అలాగే చెక్పోస్ట్ వద్ద సిసి కెమెరాలు లైటింగ్, 24 గంటల షిఫ్ట్ ల వారిగా పోలీసులను ఏర్పాటు చేశామని ఎస్ఐ తెలిపారు.



## మొసలి ఉన్నది జాగ్రత్త



**వీపనగండ్ల అక్టోబర్ 04 (జనం సాక్షి)**
వీపనగండ్ల మండల పరిధిలోని కల్వరాల గ్రామ సమీపంలోని వెంకటేశ్వర్ల బావి దగ్గర మొసలి ఉన్నదని స్థానికులు తెలిపారు. స్థానికుల వివరాల ప్రకారం శు క్రవారం రాత్రి మొసలి వెంకటేశ్వర్ల బావి దగ్గరలోని బ్రిడ్జి పైన సంచరిస్తున్నట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. రాత్రిపూట పొలాల దగ్గరికి వెళ్లే రైతులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ప్రజా వైద్యులు డాక్టర్ పగిడాల శ్రీనివాస్

**వనపర్తి బ్యూరో అక్టోబర్ 4 (జనంసాక్షి)**
వనపర్తి జిల్లా పాన్ గల్ మండలం రాయినిపల్లి,గ్రామానికి చెందిన తాళ్ల పాన్ గల్ కురుమయ్య ,అనారోగ్య కారణంగా మరణించారు. శనివారం నాడు గ్రామస్థుల ద్వారా విషయం తెలుసుకున్న కొల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నేత ప్రజా డాక్టర్ పగిడాల శ్రీనివాస్ మృతుడి నివాసానికి వెళ్ళి వారి పార్థివదేహానికి, పూలమలతో నివాళులర్పించి, వారికుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారికి మనో ధైర్యాన్ని కల్పించారు. ఆయన వెంట పొట్టిన్నేని గోపాలకృష్ణనాయుడు, జింకల శ్రీనివాస్.కొమ్ముల చంద్ర మన్యం కొమ్ముల బాలస్వామి, ఆర్ రాజు, ఎల్ జనార్ధన్, పెద్ద మున్నయ్య, కొమ్ముల నాగేంద్రం, తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపుతోనే గ్రామాల అభివృద్ధి



- మాజీ ఎమ్మెల్యే ఎస్ఏ సంపత్ కుమార్

**మానవపాడు, అక్టోబర్ 04 (జనం సాక్షి)**
అల్లంపూర్ నియోజకవర్గంలో.. స్థానిక సంస్థల ఎన్నికలపై కాంగ్రెస్ నాయకులతో అలంపూర్ మాజీ ఎమ్మెల్యే, ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. రాబోయే ఎంపిటిసి,జెడ్పిటిసి, ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచే విధంగా అందరూ కూడా సమిష్టిగా కృషి చేసి విజయ ఢంక మోగించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను పల్లె పల్లెకు వివరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉండవెల్లి మండల అధ్యక్షుడు గోపాల్, మానవపాడు మండల అధ్యక్షుడు జగన్మోహన్ నాయుడు, వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు దొడ్డప్ప,జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చర్ల కుమార్, ఆర్టీఏ మెంబర్ పల్లి సతీష్ రెడ్డి, డిసిసి జనరల్ సెక్రటరీ మహమ్మద్ సిరాజ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కంచుపాడు రామయ్య ఆచారి. తదితరులు పాల్గొన్నారు. బైరాపురం రాజు, పాండు, మెన్నిపాడు మద్దిలేటి, బొంకూరు రాధమ్మ, ఇతర గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సంపత్ కుమార్‌ని కలిసిన పెద్ద అందాలపాడు రాజేష్

ఏఐసీసీ కార్యదర్శి, అలంపూర్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యుడు ఎస్.ఏ సంపత్ కుమార్, స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా శనివారం మానవపాడుకు విచ్చేశారు. ఈ నేపథ్యంలో మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఎన్నికల నిర్వహణ గురించి చర్చించారు. ఈ సందర్భంగా యువనాయకుడు రాజేష్ సంపత్ కుమార్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం తన వంతు కృషి చేస్తానని రాజేష్ తెలిపారు.

## ప్రజావాణి బంద్ : జిల్లా కలెక్టర్

**గద్వాల నడిగడ్డ, అక్టోబర్ 4 (జనం సాక్షి)**
స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రజావాణి కార్యక్రమము తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. జడ్పిటిసి, ఎంపిటిసి, గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికల సందర్భంగా,ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయిన అనంతరం యధావిధిగా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి వచ్చి అసౌకర్యానికి గురికాకూడదని తెలియజేశారు.



## ప్రియాంక మృతికి కారకులైన వారిపై కఠిన చర్యలు తప్పవు

- జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు

**గద్వాల నడిగడ్డ, అక్టోబర్ 4 (జనం సాక్షి)**
దళిత మహిళ ప్రియాంక మృతికి కారకులైన వారి పై కఠిన చర్యలు తప్పవని, అందుకు బాధ్యులైన వారిని చట్ట ప్రకారం కఠినంగా శిక్షిస్తామని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు తెలిపారు. గట్టు మండలం చిన్నోని పల్లి గ్రామానికి చెందిన రఘునాథ్ గౌడ్ పోలీస్ కానిస్టేబుల్ పిసి నంబర్ 2620 తాను చదువుకునే దగ్గర ప్రేమించిన దళిత అమ్మాయి ప్రియాంకను, ప్రేమ పేరుతో,శారీరకంగా వాడుకొని,పెళ్లి చేసుకోవడం లేదని చిన్నోని పల్లి గ్రామానికి వచ్చి గట్టు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు ఇవ్వగ గట్టు పోలీస్ స్టేషన్‌లో జులై 17న కేసు నమోదు చేసి విచారణ అనంతరం జులై 31న నిందితుడు రఘునాథ్ గౌడ్‌ను రిమాండ్ చేస్తూ, విధుల నుండి సస్పెండ్ చెయ్యడం జరిగిందనీ జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రస్తుతం ప్రియాంక మృతికి కారకులైన వారి పై కూడ చట్ట చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, ఎంతటి వారు ఉన్న ఉపేక్షించేది లేదని, సస్పెండ్ అయిన కానిస్టేబుల్ రఘునాథ్ గౌడ్‌ను శాశ్వతంగా పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగం నుండి తొలగిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు.



## పురుగుల మందు తాగి యువకుడి ఆత్మహత్య

**చేర్యాల (జనంసాక్షి) అక్టోబర్ 04 :** మద్దూరు మండలంలోని వల్లంపట్ల గ్రామానికి చెందిన నారదాసు శ్రీకాంత్ పురుగు మందు తాగిఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన తెలిపిన వివరాల ప్రకారం నారదాసు శ్రీకాంత్ (28) గత కొద్ది రోజులుగా ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతూ మనస్తాపం చెంది శుక్రవారం రాత్రి పురుగు మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు, సన్నిహితులు చికిత్స కోసం సిద్దిపేట ప్రభుత్వ హాస్పిటల్ కి తీసుకెళ్లారు. పరిస్థితి విషమించడంతో హాస్పిటల్ లో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి శ్రీకాంత్ మరణించాడు. మృతుడి తండ్రి చిన్నతనంలోనే చనిపోవడంతో అల్లారు ముద్దుగా పెంచుకున్న కొడుకు ఇలా అర్ధాంతరంగా చనిపోవడంతో మృతుడి తల్లి రోదనలు మిన్నంటాయి.



## తెలంగాణ సంస్కృతికి నిదర్శనం బతకమ్మ

- పెద్దాపూర్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**సదాశివపేట అక్టోబర్ 4(జనం సాక్షి)**
తెలంగాణ సంస్కృతికి నిదర్శనం బతకమ్మ పండగ అని తాజా మాజీ సర్పంచ్ శ్రీనివాస్ అన్నారు. మండల పరిధి పెద్దాపూర్ గ్రామంలో శనివారం నాడు బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను గ్రామ మహిళలు, యువతులు ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు. పూలతో అలంకరించిన బతుకమ్మలను గ్రామంలోని మహిళలు సమూహాలుగా తీసుకువచ్చి, బతుకమ్మ పాటలు పాడుతూ, ఆట పాటలతో గ్రామ వాతావరణాన్ని పండగ శోభతో నింపారు. ఈ సంద ర్భంగా గ్రామ తాజా మాజీ సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు,యువతి,యువకులు పాల్గొన్నారు.



# కురుమలు అన్ని రంగాల్లో ముందుండాలి

### స్థానిక సంస్థల్లో కురుమల ఐక్యతను చాటి చెప్పాలి

### జీహెచ్ఎంసీ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్ప నగేష్ కురుమ

### జిల్లా వ్యాప్తంగా కురుమల అలాయ్-బలాయ్



**చేర్యాల అక్టోబర్ 04 (జనంసాక్షి) :** కురుమ కులస్తులు అన్ని రంగాల్లో రాణించి స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించి సత్తా చాటాలని జీహెచ్ఎంసీ కార్పొరేటర్, కురుమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూరుగడ్డ పుష్పా-నగేష్ కురుమ అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని శనివారం పటేల్ గార్డెన్ లో కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కురుమల అలాయ్ - బలాయ్ కార్యక్రమానికి కురుమ సం ఘం జిల్లా అధ్యక్షులు కోరె ఎల్లయ్య అధ్యక్షతన వహించగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లా డుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జనాభా ప్రాతిపదికన 18 శాతం ఉన్న కురుమలు విద్య, వైద్యం, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో వెనుకబడి ఉన్నారని, మేమెంతో మకంత వాటా వచ్చేంతవరకు పోరాటం నిర్వహిస్తామని తెలిపారు. అన్ని రాజకీయ పార్టీలు కురుమలకు సముచిత స్థానం కల్పించి సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కోరే ఎల్లయ్య మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా ఉన్న కురుమలు వార్డు మెంబర్ నుండి సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎంపీపీలుగా బరిలో నిలిచి గెలుపొందాలని వారికి జిల్లా కురుమ సంఘంగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. త్వరలో జిల్లా వ్యాప్తంగా గ్రామ, మండల కమిటీలు వేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిందం రాజమల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు పుల్ల బీరయ్య, ప్రధాన కార్యదర్శి అందె నాని బాబు, మీస సత్యనారాయణ, శేవల్ల రాజయ్య, అందె అశోక్, సిగిరి కొమురయ్య, కందూరి ఐలయ్య, మేక మల్లేశం, సంగెపు అనిల్, బింగి స్వామి, కోటగిరి ప్రభాకర్, బైతి నారాయణ, ఎర్రోళ్ల రమేష్, ఈరి భూమయ్య, కంతుల రమేష్, బండారి నర్సయ్య, శెట్టె కొమురయ్య, దుంపటి దేవరాజ్, అతిన మధు, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా సహాయక కేంద్రం ఏర్పాటు

### - జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

**సంగారెడ్డి, అక్టోబర్ 4 (జనం సాక్షి)**



2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా, సంగారెడ్డి జిల్లా జడ్పీ కార్యాలయ భవన సముదాయంలో ప్రత్యేక సహాయక కేంద్రం (హెల్ప్ లైన్) ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో జిల్లా ప్రజా పరిషత్ (జెడ్ పీ టీ సీ), మండల ప్రజా పరిషత్ (ఎం పీ టీ సీ), ఎన్నికల నేపథ్యంలో నామినేషన్లు, పరిశీలన, ఉపసంహరణ, అభ్యర్థుల తుది జాబితా, పోలింగ్ కేంద్రాలు, పోలింగ్, పోస్టల్ బ్యాలెట్ మరియు ఇతర ఎన్నికల సంబంధిత విషయాలపై సమాచారం, ఫిర్యాదులు, దరఖాస్తుల స్వీకరణ కొరకు ఈ కేంద్రం ఏర్పాటు చేయబడిందని తెలిపారు. హెల్ప్ లైన్ నంబర్ 8125352721 ద్వారా 24x7 సహాయక సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రస్తుతం అమలులో ఉందని, ఉల్లంఘనకు సంబంధించిన వివరాలు పై నంబర్ ద్వారా తెలియజే యవచ్చుని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా ప్రజలు ఎన్నికల నిర్వహణ, ఫిర్యాదులు, సమాచా రానికి సంబంధించి, సహాయక కేంద్రాన్ని సంప్రదించవచ్చని తెలిపారు.

# ప్రేమ విఫలం.. యువతి మృతి

**గద్వాల నడిగడ్డ, అక్టోబర్ 4 (జనం సాక్షి)**



ఖమ్మం జిల్లా పాల్వంచకూ చెందిన ప్రియాంక గట్టు మండలం చిన్నోని పల్లె గ్రామంకు చెందిన రాఘవేంద్ర గౌడు గత కొన్ని నెలలుగా హైదరాబాదులోని కోచింగ్ సెంటర్లో ప్రేమ వివాహారం నడిపించి నట్లు తెలుస్తోంది. ఇటీవల కాలంలో రాఘవేంద్ర గౌడ్ పోలీస్ కానిస్టేబుల్ గా ఎంపిక కావడంతో తనను పెళ్లి చేసుకోవాలని డిమాండ్ చేస్తూ తన స్వగృహమునందు కుటుంబ సభ్యులతో కలసి మృతురాలు ప్రియాంక ధర్నా చేపట్టడం జరిగింది. పెళ్లికి రాఘవేంద్ర గౌడ్ తో పాటు కుటుంబ సభ్యులు పెళ్లికి నిరాకరించడంతో గత రెండు మూడు నెలలుగా ప్రియుడి ఇంటి వద్ద నివసిస్తుంది. ఇటీవల కాలంలో ప్రియుడి కుటుంబ సభ్యులు మల్దకల్ మండల కేంద్రంలో వారి బంధువులు ఇంటి దగ్గరకూ దసరా పండుగ నిమిత్తం వెళ్ళగా ప్రియాంక కూడా అక్కడికి వెళ్లడంతో వారి ఇరువురి మధ్య వాదోపవాదాలు జరగడంతో మనస్థాపానికి గురై క్రిమి సంహారక మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడగా చికిత్స నిమిత్తం గద్వాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా శనివారం మృతి చెందినట్లు వైద్యులు



తెలిపారు. ఈ సంఘటనపై రాఘవేంద్ర గౌడ్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వివిధ కుల సంఘాలకు చెందిన నాయకులు ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర ధర్నాకు దిగారు. ఈ విషయంపై ప్రియాంక తల్లి ఫిర్యాదు మేరకు గట్టు పోలీసులు కేసు నమోదు చేసి ఎఫ్ఐఆర్ కాపీ ఇచ్చేంతవరకు పోస్టుమార్టం చేయించేది లేదని ప్రియాంక తల్లిదండ్రులతో పాటు ప్రజాసంఘాల నాయకులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు అందుకు స్పందించిన పోలీసులు శనివారం రాత్రి 8 గంటల తర్వాత 22 మందిపై కేసు నమోదు చేసి ఎఫ్ఐఆర్ కాపీ ఇవ్వడంతో ప్రజాసంఘాల నాయకులు, మృతురాలి తల్లిదండ్రులు ఫిర్యాదు మేరకు గట్టు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని డిఎస్పి మొగిలయ్య హామీ ఇవ్వడంతో ప్రజాసంఘాల నాయకులు ఆందోళనను నియమించారు. అనంతరము పోస్టుమార్టం నిర్వహించి వారి తల్లిదండ్రులకు శవాన్ని అప్పజెప్పినట్లు పోలీసులు తెలిపారు.

# అధికారుల రంగ ప్రవేశం.. ఆ ఇద్దరు సురక్షితం

**పాపన్నపేట, అక్టోబర్ 4 (జనంసాక్షి) :** మంజీరా వరద నీటి ప్రవాహంలో కొట్టుకుపోతున్న ఇద్దరు యువకులను పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది వారిని కాపాడి ప్రాణపాయ ప్రమాదాన్ని తప్పించారు. పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. హైదరాబాద్ కూకట్ పల్లికి చెందిన 20 మంది యువకులు దుర్గామాత విగ్రహాన్ని నిమజ్జనం చేసేందుకు శనివారం మెదక్ జిల్లా ఏడుపాయలకు వచ్చారు. వనదుర్గమ్మ ఆలయం సమీపంలో ఉన్న చెక్ డ్యాం అవతలి వైపు విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. కాగా అనంతరం స్నానం చేసేందుకు వినయ్,సాయి అనే ఇద్దరు యువకులు నదిలోకి దిగారు. ఈక్రమంలో వినయ్ అనే యువకుడు కాలు జారి నీటి ప్రవాహంలో కొట్టుకుపోతుండగా మరో యువకుడు సాయి కాపాడేందుకు ముందుకు వెళ్లగా ఇద్దరు సైతం ప్రవాహంలో కొంత దూరం కొట్టుకుపోయి నీటి మధ్యలో ఉన్న చెట్లను పట్టుకొని ఆగారు. అక్కడ బిక్కు బిక్కు మంటూ ఉండగా తోటి స్నేహితులు,స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న అధికారులు రంగ ప్రవేశం చేశారు. పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ క్యూఆర్టీ,పోలీసు సిబ్బంది అక్కడికి చేరుకున్నారు. ఉన్నతాధికారులకు సమాచారం అందించగా మెదక్ డీఎస్పీ ప్రసన్నకుమార్,గ్రామీణ సీఐ జార్జి,అగ్నిమాపక కేంద్రం అధికారి వెంకటేష్ సిబ్బందితో అక్కడికి చేరుకున్నారు. ఫైర్,పోలీసు సిబ్బంది తాడు సాయంతో నది లోకి దిగి ఇద్దరిని రక్షించి ఒడ్డుకు చేర్చారు. సంబంధీకులకు అప్పగిం చారు. మెదక్ డీఎస్పీ మాట్లాడుతూ .. నీటి ప్రవాహ ప్రాంతాల వద్ద ప్రజలు, యువకులు అప్రమత్తంగా ఉండాలన్నారు. నిమజ్జనాల కోసం వచ్చే వారు నది ప్రవాహం వైపు వెళ్లొద్దని,పోలీసు అధికారుల సూచనలు పాటించాలన్నారు.



# ఘనంగా జన హృదయ నేత నీళ్ల నిరంజన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**శ్రీరంగాపూర్ అక్టోబర్ 4 (జనం సాక్షి)**

శ్రీరంగాపూర్ మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఆర్.వెంకటస్వామి ఆధ్వర్యంలో శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తానందు ప్రియతమా నేత మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని మండల బిఆర్ఎస్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. వనపర్తి అభి వృద్ధి ప్రదాత మా అందరి గుం డెల్లో నిలిచిన జన హృదయనేత సింగి రెడ్డి మాజీ మంత్రి జన్మ దిన పుర స్కరిం చుకొని కేక్ కట్ చేశారు.

ఈ కార్యక్ర మంలో మండల నాయకులు మాట్లాడుతూ వలసల పాలమూరు పచ్చబడిన పాలమూరుగా మార్చి ప్రజల చేత నీళ్ల నిరంజనుడిగా పేరు తెచ్చుకున్న ప్రజానాయకుడు అని వ్యవసాయంలో తెలంగాణ నెంబర్వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘన నేత మన సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అని కొనియాడారు. ప్రజల మనసుల్లో సుస్థిర స్థానము సంపాదించుకున్న ప్రజా సేవకుడు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇలాంటి జన్మదినాలు మరెన్నో జరుపుకోవాలని కోరారు. బంగారు తెలంగాణ దిశగా అడుగులు వేయాలని ఆకాంక్షిస్తూ శ్రీరంగాపూర్ మండల టిఆర్ఎస్ పార్టీ వివిధ హొదాలో నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కేక్ కట్ చేసి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆర్ వెంకటస్వామి మరియు పిఎసిఎస్ ప్రెసిడెంట్ జగన్నాథం నాయుడు, మాజీ రైతుబంధు అధ్యక్షుడు ఆర్ గౌడ నాయక్,మరియు సీనియర్ నాయకులు పృథ్వీరాజ్, రాధాకృష్ణ, బి వెంకటేష్ నాయుడు, పి సుదర్శన్ రెడ్డి,జలీల్, చీర్ల శివసాగర్,శ్రీనివాసులు, శ్రీనివాసులు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.